క్లుప్తంగా

ప్రభుత్వ కొలువు సాధించిన రైతు బిడ్డ



చిలకల చైతన్య, మర్రిగూడెం

త్రిపురారం: మండలంలోని మర్రిగూడెం (పలుగు)కు గ్రామానికి చెందిన చిలకల చైతన్య టీజీపీఎస్సీ నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ (ఏఈఈ) ఉద్యోగం సాధించింది. చైతన్య తండ్రి చిలకల సైదులు గ్రామంలో వ్యవసాయం చేస్తుండగా తల్లి అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తోంది. ఉస్మానియ యూనివర్సిటీలో ఎంటెక్ కొనసాగిస్తూనే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కొలువు సాధించింది.

నేడు సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం

డిండి : సీపీఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం మండల కేంద్రంలోని ఈజీ గార్డెన్‌లో సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఆ పార్టీ జాతీయ సమితి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా గంగాధర్



నియామక పత్రం అందుకుంటున్న గంగాధర్

మిర్యాలగూడ టౌన్ : బీసీ యువజన సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మిర్యాలగూడకు చెందిన ఎర్రబెల్లి గంగాధర్‌ను నియమిస్తూ ఆదివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య ప్రకటించారు. అనంతరం నియామక పత్రాన్ని హైదరాబాద్‌లో గంగాధర్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని ఉద్యమాలు చేపడతానన్నారు. సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో అన్నదానం



అన్నదానం చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రయాణికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమావాస్యతో పాటు స్నేహితుల దినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ ఇన్‌చార్జీ పీఆర్‌ఓ రాయపూడి భవాని, రీజియన్ 8వ చైర్ పర్సన్ వీరవెల్లి పద్మావతి, డిస్ట్రిక్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పద్మావతి, వాసవీ వనిత క్లబ్ అధ్యక్షురాలు కొండూరు ఇందిరా, వాసవి క్లబ్ వనిత కుసుమాంబ కార్యదర్శి విరవెల్లి శ్రీదేవి, అన్నదాతలు విజయరామ్‌శేఖర్, తదితరులున్నారు.

వెంకట్రాం మృతి బాధాకరం



వెంకట్రాం మృతదేహం వద్ద నివాళులర్పిస్తు, రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి : మండలంలోని ఏపూర్ తండాకు చెందిన రమావత్ వెంకట్రాం మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం వెంకట్రాం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట తులసిరాం, లాలునాయక్, తదితరులున్నారు.

ఆర్టీసీ ఎంప్లాయీస్ హక్కుల కోసం పోరాడుతాం

నల్లగొండ: ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ హక్కుల కోసం సీపీఐ పోరాడుతుందని సీపీఐ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న అన్నారు. ఆదివారం నల్లగొండలోని మగ్దూం భవన్‌లోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పాండురంగయ్య, పాటి అప్పారావు, నెల్లికంటి సత్యం, పల్లా దేవేందర్ రెడ్డి, మంగ, వెంకటయ్య పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌పై నిషేధం అమలు ఏదీ!

- విచ్చలవిడిగా కవర్ల వినియోగం
- నోటీసులు, జరిమానా విధించినా స్పందించని వ్యాపారులు
- తనిఖీలు ముమ్మరం చేస్తామంటున్న మున్సిపల్ కమిషనర్



మిర్యాలగూడ పట్టణంలోని ఓ దుకాణంలో ఉన్న ప్లాస్టిక్ గ్లాస్‌ల కట్టలు

మిర్యాలగూడ టౌన్ : ప్లాస్టిక్‌పై నిషేధం మిర్యాలగూడ మున్సిపాలిటీ సక్రమంగా అమలు కావడం లేదు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగి ఉన్న పాలిథిన్ వాడకాన్ని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధం విధించినప్పటికీ అమలులో ఎక్కడా కనిపించడం లేదు. ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, విద్యావంతులు, పర్యావరణ ప్రేమికులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వాడకం మాత్రం తగ్గడం లేదు. సరైన నిఘా లేకపోవడం, మొక్కుబడిగా తనిఖీలు, అడపదడప జరిమానా విధించడంతో పాలిథిన్ కవర్ల వాడకం అడ్డు అదుపులేకుండా పోయింది. మున్సిపాలిటీలో ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు దర్శనం ఇస్తుండటంతో అధికారులు పనితీరు ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది.

బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు

పాలిథిన్ కవర్లు వాడకంలో అనేక అనార్థాలున్నాయనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్లాస్టిక్‌ను నిషేధించింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చెత్త వాహనాలు ఇంటి వద్దకు పంపిస్తుంది. అయినప్పటికీ బహిరంగ ప్రదేశాలు, రోడ్లపక్కన ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు, గ్లాస్‌లు దర్శనమిస్తున్నాయి. కూరగాయాలు, పండ్లు, సరుకులు ఇతర తినుబండారాలను విక్రయించే వ్యాపారులు యథేచ్ఛగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్లాస్టిక్ నిషేధం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. ప్లాస్టిక్ కవర్ల వలన జరిగే అనార్థాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు. మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ అమ్మకందారులపై నామమాత్రపు జరిమానాలు విధించి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో అధికారులు వేసిన జరిమానాలు, నోటీసులు కూడా వ్యాపారులు లెక్క చేయడం లేదు. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో తూతూ మంత్రంగా తనిఖీలను నిర్వహించి ర్యాంకుల కోసం ఆరాటపడుతున్న అధికారులు నిషేధంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

విక్రయదారులకు నోటీసులు ఇచ్చాం



ప్లాస్టిక్ నియంత్రణపై మున్సిపల్ ప్రత్యేక దృష్టిని సారించింది. ఇప్పటికే ప్లాస్టిక్ విక్రయదారులకు నోటీసులు కూడా జారీ చేయడం జరిగింది. తనిఖీలను కూడా చేపట్టడం జరుగుతుంది. ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు దొరికితే తప్పని సరిగా చర్యలను తీసుకుంటాం. వారం వారం మున్సిపల్ సిబ్బందితో ఎప్పటికప్పుడు షాపులను తనిఖీలు చేయిస్తున్నాం. అదే విధంగా జరిమానా కూడా విధిస్తున్నాం. పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు వార్డు వారీగా సదస్సులు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాం.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

ముగిసిన ధర్మ జాగరణ సమితి శిక్షణ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని శివాలయం, కిరాణా మర్చంట్ అసోసియేషన్ హాల్‌లో ఐదు రోజులుగా ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ శిక్షణలో ధర్మ జాగరణ జిల్లా సంయోజక్ నందుల లక్ష్మీనరసింహాస్వామి మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు నిత్యం గృహ పూజా విధానంపై ఈ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణలో 42 మంది వరకు శిక్షణ పొందారు. ఈ ముగింపు కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ధర్మ జాగరణ పరియోజన సహా ప్రముఖ్ లక్ష్మీకాంత్, మిర్యాలగూడ ఆర్ఎస్ఎస్ నగర సహకార్యవాహ చెరుపల్లి కరుణాకర్, నల్లగొండ విభాగ్ పూర్తి బంటు శ్రీనివాస్, మహంకాళి నాగేశ్వర్‌రావు, కవిత, ఆమని తదితరులున్నారు.



ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి : డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 9న నల్గొండ జిల్లాలో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ సదస్సు కరపత్రాన్ని స్థానికంగా ఆవిష్కరించి మాట్లాడారు. రిజర్వాయర్లకు సంబంధించిన పనులను కొంత మేరకు జరిగినప్పటికి కీలమైన డీపీఆర్‌ను ఆమోదించకపోవడం, 27 కిలోమీటర్లు కాలువను తవ్వే పనులకు సంబంధించి పర్యావరణ అనుమతుల కోసం లేఖ రాయలేదన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, పర్యావరణ అనుమతులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం చింతపల్లి మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు,ఎల్లయ్య, రాజయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యసనాలకు బానిస కావొద్దు



చర్చాగోష్టిలో పాల్గొన్న మేధావులు, విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థులు వ్యసనాలకు గురికావొద్దని టీటీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, సామాజిక వేత్త జాడి రాజు, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక కేఎల్ఎన్ బాలికల జూనియర్ కళాశాలలో బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 'విద్యాలయాల్లో విద్యార్థుల వింత పోకడలు – తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కర్తవ్యం' అనే అంశంపై మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థులు, తల్లిదండ్రులతో చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై పట్టింపు లేని తనంతో విద్యార్థులు పక్కదోవ పడుతున్నారన్నారు. విద్యార్థుల దృష్టి చదువుపై మాత్రమే ఉండాలని, ఇతర విషయాల్లో జోక్యం చేసుకుంటే భవిష్యత్ అంధాకారంగా మారుతుందన్నారు. ప్యాషన్ పేరుతో విద్యార్థులు వేసుకునే వేషాదరణ, కట్టింగ్‌లు సమాజానికి ఏం సంకేతాలు ఇస్తున్నాయో ఆలోచించాలన్నారు. పిల్లలు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థుల దృష్టి కేవలం చదువుపైనే ఉంచుకోవాలన్నారు. అదే విధంగా పలువురు విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే అట్లాస్, నిఘంటువులను ఉచితంగా అందించారు. బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్తానాయక్ అధ్యక్షతన నిర్వహించిన చర్చ గోష్టిలో ఉపాధ్యాయులు గణేష్, బీజేపీ పట్టణ కార్యదర్శి చిలుకూరి శ్యాం, ఎంఐఎం జిల్లా కార్యదర్శి ఫారూఖ్, టీడీపీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాసాచారి, శ్రీనివాస్‌రెడ్డి, సామాజిక కార్యకర్త డాక్టర్ మునీర్, బీసి ఉద్యోగుల సంఘం నాయకులు కోలా సైదులు, న్యాయవాది రాజశేఖర్, ఎరుకుల సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జగిరి అంజయ్య, కళాకారులు దారం మల్లేష్ యాదవ్, రెమడాల పరశురాములు, ఉద్యోగుల సంఘం నాయకులు చింత మధు తదితరులున్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వజీరాబాద్, ముల్కల కాల్వల నుంచి నీటిని విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఇటీవల రైతులకు రుణమాఫీ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. ఈ ఏడాది వరుణుడు కరుణించి రైతులకు సకాలంలో నీరు అందడం చాలా ఆనందంగా ఉందన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించేందుకు నీటిని విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతులకు పక్షాన నిలబడి వారికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యానికి కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వైష్ణవి ఫుడ్ ప్రొడక్ట్స్ ఆధ్వర్యంలో 250 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల వల్ల వర్షాలు సరిగా పడక సమస్త జీవకోటి ఇబ్బందులకు గురువుతుందన్నారు. భవిష్యత్‌తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : ముల్కలకాల్వ మేజర్ వద్ద పూజలు చేసి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పదోన్నతులతో ఉపాధ్యాయులకు గౌరవం

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో పదోన్నతులతో ఉపాధ్యాయులకు గౌరవం దక్కిందని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అద్దంకి-నార్కట్‌పల్లి బైపాస్ రోడ్డులోని లక్ష్మీ ఫంక్షన్‌హాల్లో తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ఉపాధ్యాయుల ఆత్మీయ సత్వర సభలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, టీజీయూఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గోవింద్‌నాయక్, మోతిలాల్‌నాయక్‌లతో కలిసి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమేనన్నారు. అదే విధంగా ఎంఈఓలు, డిప్యూటీ డీఈఓలు, డైట్ లెక్చరర్లు వంటి పదోన్నతులు కూడా త్వరలోనే ప్రకటన వస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దాలన్నారు. ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భాణావత్ సైదులునాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, రాష్ట్ర గిరిజన సంఘం నేత ధీరావత్ స్కైలాబ్‌నాయక్, మండల విద్యాధికారి బాలాజీనాయక్, బాలునాయక్, చత్రునాయక్, టీజీయూఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వర్‌రావు, కుర్ర కృష్ణాకాంత్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతినాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగ్యానాయక్, వెంకన్ననాయక్, రవినాయక్, భీమ్లానాయక్, గోపినాయక్, చందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

7న రవీంద్రభారతిలో ప్రజా కళల పండుగ



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహ

దేవరకొండ : ఈనెల 7న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించనున్న ప్రజా కళల పండుగను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన ప్రజా నాట్యమండలి కోలాట కళాకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత కళాకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు హెల్త్ కార్డులు, వృద్ధ కళాకారులకు నెలకు రూ.6వేలు పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో మినీ రవీంద్రభారతీలు నిర్మించాలన్నారు. ప్రజాకళల పండుగకు అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున కళాకారులు వచ్చి తమ ఆటపాటలతో ప్రదర్శనలు ఇస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, రాములు,సైదులు, వెంకటయ్య, జ్యోతి, జయమ్మ, సంపతమ్మ, లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం



మిర్యాలగూడ అర్బన్ : చైతన్యనగర్ కాలనీలో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న మహిళలు



దేవరకొండ : కేక్ కట్ చేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీ

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని అసోసియేషన్ భవనంలో అధ్యక్షుడు ఎస్‌వీటీ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మత భేదం లేకుండా ఒకరి కష్టాలను ఒకరు పంచుకోవడమే ఇద్దరి మధ్య అసలైన స్నేహమని పేర్కొన్నారు. భూమి మీద వెలకట్ట లేనిది ఒక్క స్నేహమేనన్నారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. రవి ప్రకాష్, ఉమా మహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, లెండాలె మోహన్, పంతులాల్, తాళ్ల సురేష్, భాస్కర్‌రెడ్డి, క్రాంతి, చందునాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని చైతన్యనగర్ రోడ్డు నెంబరు-4లో మహిళలు పెద్ద ఎత్తున స్నేహితుల దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. అలాగే పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో ఆదివారం పతాంజలి యోగా ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు కుసుమ, రజిత, సంధ్య, మమత, రాణి, కమల, స్వాతి, రేఖ, కరుణా, యోగా సంస్థ గురువు పోలిశెట్టి లక్ష్మయ్య, రాచయ్య, సూర్యరావు, నళినిశ్రీనివాస్, వరలక్ష్మి, రాజేశ్వరీ, శంకర్‌నాయక్, గోవర్ధన్‌రెడ్డి, నర్సయ్య, శ్వేత, వాసవి, రాజ్యలక్ష్మి, ఉమ తదితరులున్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో యువత, పెద్దలు, మహిళలు తేడా లేకుండా స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో అంతా ఒకే చోటికి చేరుకొని స్నేహితుల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

మిర్యాలగూడ అర్బన్ : ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, యువకులు, మహిళలు ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని చైతన్యనగర్ కాలనీలో నిర్వహించిన ఫ్రెండ్ షిప్ డేలో మహిళలు కాలనీలో సందడి చేశారు. స్నేహితుల రోజు శుభాకంక్షలు తెలుపుతూ బ్యాండ్స్ కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కుసుమ, రజిత, సంధ్య, మమత, రాణి, కమల, స్వాతి, రేఖ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

'రాజకీయ కక్షతోనే కూల్చుతామంటున్నారు'

నల్లగొండ టూటౌన్ : రాజకీయ కక్షతోనే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ భవనాన్ని కూల్చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అంటున్నాడని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నల్లగొండ పట్టణంలో ఏ రాజకీయ పార్టీ కార్యాలయ భవనానికి అనుమతి లేదన్నారు. ఈ నెల 11వ తేదీలోగా కూల్చాలని మంత్రి అధికారులను బెదిరించడం సమంజసం కాదన్నారు. తాము గతంలో అనుమతి కోసం దరఖాస్తు చేశామని, ఏ రాజకీయ కార్యాలయ భవనానికి అనుమతి లేకపోవడంతో అప్పటి మున్సిపల్ అధికారులు అనుమతి ఇవ్వకుండా జాప్యం చేశారని తెలిపారు. నిబంధనల మేరకు 33 శాతం జరిమానా చెల్లిస్తామని అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు నెల రోజుల క్రితమే దరఖాస్తు చేశామన్నారు. కొన్ని పార్టీల భవనాలకు సంబంధించిన స్థలాల పత్రాలు కూడా లేవన్నారు. మంత్రి కోమటిరెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని చేసే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చట్టపరంగా ఎదుర్కొంటామన్నారు.

రాత్రి వేళల్లో వ్యాపారాలకు వెసులుబాటు కల్పించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న వ్యాపారులు

మిర్యాలగూడ : పట్టణంలోని వ్యాపారస్తులకు రాత్రి వేళల్లో రెండు గంటలపాటు వెసులుబాటు కల్పించాలని పలువురు వ్యాపారులు ఆదివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పట్టణంలోని ఆయా వీధుల్లో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు వందకుపైగా ఉన్నాయన్నారు. వాటి వల్ల సుమారు రెండు వేల మంది ఉపాధి పొందుతున్నారన్నారు. హోటళ్లకు రాత్రి పది గంటల తరువాతనే గిరాకీ ఉంటుందన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా మిర్యాలగూడ పట్టణంలోనే రాత్రి 10.30తరువాత హోటల్స్‌ను మూసి వేయాలని పోలీసులు ఒత్తిడి తీసుకొస్తున్నారని దీంతో తమకు గిరాకీలు లేక ఇబ్బందులు పడుతున్నామని, కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో హోటల్ వద్దకు వచ్చి హోటల్ యజమానులతోపాటు తినేందుకు వచ్చిన వినియోగదారులపై లాఠీచార్జీ చేస్తున్నారన్నారు. దీనివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి తమ దుకాణాలను రాత్రి 12గంటల వరకు తెరిచి ఉంచేందుకు వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోసిన్, జలగం, వసంత్, మధు, పాపయ్య, చింటూ యాదవ్, రుకేష్, సుబ్రహ్మణ్యం, అశోక్, సతీష్, బాబా, మత్తూజ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం- పచ్చదనం' విజయవంతం చేయాలి

అడవిదేవులపల్లి : నేటి నుంచి నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడవిదేవులపల్లి ఎంపీడీఓ కరుణాకర్‌రావు ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ మహిళా సంఘాలు, యువజన సంఘాలు అందరు భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏరోజుకు ఆ రోజు షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.

డిండి : నేటి నుంచి ఈనెల 9వ తేదీ వరకు కొనసాగే స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు,యువజన సంఘాల నాయకులు,మహిళ సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీఓ డానియల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టడం, మొక్కలు నాటడం, తాగునీటి సరఫరా, ప్రజలకు మంచి వైద్యం అందించేందుకు కార్యక్రమ ఉద్దేశమన్నారు.

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని 26 గ్రామపంచాయతీల్లో కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఈనెల 5నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ గ్రామంలో ఐదు రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాల్వ పూడికతీత పనులు ప్రారంభం

నల్లగొండ రూరల్: పానగల్ ఉదయ సముద్రం నుంచి ఈ-39, 40 కాల్వలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సొంత నిధులతో చేపట్టిన పూడికతీత పనులను డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా మంత్రి కోమటిరెడ్డి సొంత నిధులతో కాల్వల పూడికతీత పనులు చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగూరి లక్ష్మయ్య, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మాట్లాడుతూ పూడికతీత పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందిస్తామన్నారు. ఈ కాల్వ ద్వారా ఖాజీరామారం, తానేదారుపల్లి, కంకణాలపల్లి, జంగారెడ్డిగూడెం రామలింగాలగూడెం సాగునీరు అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో శ్యాంసుందర్, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, అంజి, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, షబ్బీర్ బాబా, పాల్గొన్నారు.


పోటీ పరీక్షల మెటీరియల్ అందజేత



మెటీరియల్ అందజేస్తున్న ఏఎస్పీ భాస్కర్‌గౌడ్

నల్లగొండ రూరల్: ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పేద విద్యార్థులకు నాతి లక్ష్మీనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెటీరియల్ అందజేయడం అభినందనీయమని ఏఎస్పీ భాస్కర్‌గౌడ్ అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో రూ.40 వేల విలువైన గ్రూప్స్ మెటీరియల్‌ను ఎస్ఎల్ఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ నాతి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన అందజేశారు. కార్యక్రమంలో నాతి గణేశ్, మల్లం మల్లేష్, మల్లయ్య, స్వామిగౌడ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుర్రంపోడు : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



నిడమనూరు : మోడల్ స్కూల్‌లో..

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల 1991-1992 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్నేహితుల దినోత్సవం రోజు ఘనంగా జరుపుకున్నారు. 32 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను గురువులతో కలిసి పంచుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడ్డ వారంతా ఒక్క చోట చేరి ఆత్మీయంగా పలుకరించుకుని భవిష్యత్‌లోనూ ఒకరికి నొకరు అండగా ఉండాలన్నారు. ఆనాటి తమ గురువులు గోపిడి భిక్షంరెడ్డి, చింతరెడ్డి ముత్యంరెడ్డి, ముశం యాదగిరి, ఏలూరు అశోక్‌కుమార్, సత్యంరెడ్డిలను గజమాలలు, శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. తమ గురువులతో మళ్లీ పాఠాలు చెప్పించుకుని ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సూదిని జగదీశ్వర్‌రెడ్డి, గోశిక శ్రీనివాస్, ఎండి లతీఫుద్దీన్, ఎం. సునీల్‌కుమార్, చింతరెడ్డి సుదీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : మండల కేంద్రంలోని టీజీ మోడల్ స్కూల్‌లో 2013-2015వ విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి మధుర స్మృతులను తులచుకొని సంతోషంగా గడిపారు. అనంతరం ఆనాటి ఈనాటి ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.